
# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 20 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 51 | పేజీలు 07 | వెల : 6/-

## వ్యవసాయం చేసే వారికే

# రైతు బంధు

**పంట పండించే వారికే చేయూత**

**ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**కేంద్ర మంత్రులతో భేటీ**

**గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, నూతన కోకనట్ బోర్డు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇవ్వడం తమ ప్రభుత్వం నిర్ణయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. పంట ఎవరైతే పండిస్తారో వారికే చేయూత ఇవ్వడమే సరైన నిర్ణయమని స్పష్టం చేశారు. రైతు క్షేమం కోసమే తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ విషయంలో కౌలు రైతు, భూమి యజమాని చర్చించుకొని ఎవరు రైతుబంధు తీసుకోవాలో వారే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఏపీలో ఉన్నట్టు కౌలు రైతు ఒప్పందాలు తెలంగాణలో లేవని గుర్తు చేశారు. తెలంగాణ, ఏపీలో భూ చట్టాలు వేరని గుర్తు చేశారు. గురువారం నాడిక్కడ ప్రగతి మైదాన్‌లోని భారత మండపంలో నిర్వహించిన ప్రపంచ ఆహార సదస్సులో రాష్ట్రం తరపున మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మెన్ యూసుఫ్ అలీ, మోనిన్ ఇండియా ఎండి జెర్మైన్ అరౌద్, బిఎల్ అగ్రో ఎండి నవనీత్ రవికర్‌లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అందులో భాగంగా తెలంగాణలో ఉన్న అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారు. తరువాత భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేవలం 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసిందని, తమ ప్రభుత్వం 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని వెల్లడించారు. ఒకేసారి రూ.18 వేల కోట్ల ఇచ్చి రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పంట నష్టంతో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రీమియం ప్రభుత్వమే కట్టి ఇన్సూరెన్స్ చెల్లిస్తుందని చెప్పారు. ప్రతిపంట, ప్రతిరైతుకు బీమా వర్తించేలా రూ.3 వేల కోట్లతో ఇన్సూరెన్స్ చేయనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పారిశ్రామిక విధానం గురించి వివరించి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

మిగతా 7లో..

## స్కిల్ యూనివర్సిటీ

# దేశానికే ఆదర్శం

**రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.100 కోట్లు కేటాయింపు**

- నిధుల లోటు లేకుండా కార్పస్ ఫండ్ ఏర్పాటు
- పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సీఎం విజన్ బాగుంది : ఆనంద్ మహీంద్రా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇంజినీరింగ్ చదివి నైపుణ్యం లేక లక్షలాది మంది సంబంధం లేని వృత్తిలో అరకొర జీతాలతో పని చేస్తున్నారు. చిన్న చిన్న ఉద్యోగాల కోసం సాంకేతిక పట్టభద్రులు తన వద్దకు వచ్చిన సందర్భాలనేకం. ఈ నేపథ్యంలో పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దాలనే ఆలోచనలోంచి పుట్టిందే "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" ఇందు కోసం 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించాం. దీన్ని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దే గొప్ప పనిలో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, చైర్మెన్ ఆనంద్ మహీంద్రాతో కలిసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సమావేశమై భవిష్యత్ ప్రణాళికపై చర్చించారు. యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన యూనివర్సిటీకి నిధుల కొరత లేకుండా పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామనీ, తమ వంతు సహకారం అందించాలని కోరారు. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి ముందుకొచ్చే వారు, తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను వీటికి పెట్టుకోవచ్చని పేర్కొన్నారు. అనుకున్నదే తడవుగా వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామనీ, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మెన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదనీ, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉండవనీ, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే

మిగతా 7లో..

# హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలి

**ఈటల రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైడ్రాకు ఎలాంటి చట్టబద్దత లేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చర్చించి హైడ్రాకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామలో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుమ్ములాటలు భయటపడకుండా హైడ్రా పేరుతో డైవర్షన్ చేస్తున్నారని విమర్శలు చేశారు. పేదల భూములు రేవంత్ జాగీర్ కాదని హెచ్చరించారు. చెరువులు, వాగుల రక్షణకు భూసేకరణ చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్

**దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




తెలంగాణలోని స్కూళ్లకు వరుసగా 13 రోజులు సెలవులు రానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.. దీంతో అక్టోబర్ 15వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభం కాను న్నాయి. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతితో సెలవులు ప్రారంభం కామన్నాయి. ఆ తర్వాత నుంచి బతుకమ్మ, దసరా సెలవులు ఉంటాయని విద్యాశాఖ అధికారులు వివరించారు. కొన్ని ప్రయిట్ పాఠశాలలు అక్టోబర్ 1వ తేదీ నుంచి సెలవులు ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. మళ్లీ అక్టోబర్ 15వ పునః ప్రారంభం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం పంపాయి. వరుసగా 13 రోజులు సెలవులు రావడంతో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు. ఊర్లకు వెళ్లడానికి సిద్ధం అవుతున్నారు.

## తాగిన మైకంలో

# తల్లిని చంపిన కొడుకులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తాగిన మైకంలో అన్నదమ్ముల గొడవకు అడ్డు వచ్చిందని ఓ వృద్ధురాలైన తల్లిని కుమారులు చంపారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సయ్యద్ మల్కాపూర్ పంచాయతీలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి పంచాయతీకి అనుబంధంగా ఉన్న చెంచుపల్లికి చెందిన శంకరమ్మ (60) కొన్నేళ్ల క్రితం పరిగి మండలం, సయ్యద్‌మల్కాపూర్ గ్రామానికి తన ఇద్దరు కుమారులతో కలిసి వలస వచ్చింది. ఇక్కడే గుడిసెలు వేసుకుని నివాసం ఉంటోంది. కూలి, నాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే అప్పుడప్పుడు తల్లితో ఆమె కుమారులు వెంకటయ్య, శ్రీను గొడవపడేవారు. ఇదే క్రమంలో బుధవారం రాత్రి సమయంలో మద్యం సేవించిన ఇద్దరు కుమారులు, వారి భార్యలతో గొడవ పడ్డారు. ఎందుకు గొడవ పడుతున్నారని అడిగి జోక్యం చేసుకుని విడిపించేందుకు వచ్చిన తల్లిని రెండవ కుమారుడు శ్రీను ఎదలో తన్నాడు. దీంతో వెనక్కిపడిన శంకరమ్మ అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే అంబులెన్స్ సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సంతోష్‌కుమార్ గురువారం సయ్యద్‌మల్కాపూర్‌ను సందర్శించి జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆరు నెలల్లో హెల్త్ హబ్‌గా వరంగల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత వ రంగల్ ప్రధాన నగరమని, ఆరు నెలల్లో జిల్లా కేంద్రాన్ని హెల్త్ హబ్‌గా మారుస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అ న్నారు. నర్సంపేటలో రూ.183 కోట్ల నిర్మించిన ప్రభుత్వ జిల్లా ఆసుప త్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాలను స్థానిక ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్‌తో కలిసి ఆయన గురువా రం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. బ్రెయిన్ ట్రాన్స్‌లేషన్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఐవిఎఫ్, ట్రామా ట్రాన్స్‌ప్లాంటేషన్‌ల కోసం హైదరాబాద్ త దితర ప్రాంతాలకు జిల్లా ప్రజలు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ఈ నేపథ్యంలో వరంగల్‌ను హెల్త్ హబ్‌గా చేయడమే తమ ప్రభుత్వ లక్షమని తెలిపారు. రాష్ట్రంలో వైద్య, వైద్యం అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, అదే తరహాలో వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రు ల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ రెం డు రంగాలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు.




**రాష్ట్రంలో కొత్తగా మరో 8 మెడికల్ కళాశాలలు**

మంజూరు చేశామన్నారు. నర్సంపేటలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల ఏర్పాటవుతుందన్నారు. ప్రతి గ్రా మంలో నర్సులు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు ఉండాలనే ఆలోచనలో ప్ర భుత్వం ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ పోస్టుల భర్తీ, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరత లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఉస్మానియా ఆసుపత్రిని గతంలో పట్టించుకునేవారే లేరని, ఇప్పుడు తమ ప్రభుత్వం వందల కోట్ల నిధులతో ప్రకటించినట్లు తెలిపారు. 60 ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ పోరాటం త రువాత రాష్ట్రం సాధించుకున్నామని, అయినా ప్రజలకు జాతీయ పార్టీకి కాకుండా

మిగతా 7లో..

TIMES OF VARTHA (20-09-2024)_times of varha main (13-2).qxd 9/20/2024 6:04 AM Page 2



## కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంల తరలింపు



### పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లో గల ఈవీఎం గోడౌన్ నుంచి కట్టుదిట్టమైన భద్రత నడుమ సాంకేతిక లోపాలు తలెత్తిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను గురువారం బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీ.ఈ.ఎల్) కు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు జరిగింది. పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో 78 బ్యాలెట్ యూనిట్లు, రెండు కంట్రోల్ యూనిట్లను బీ.ఈ.ఎల్ కు తరలించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించిన కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జాతిపిత మహాత్మా గాంధీ 150 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం తెలిపారు. ప్రిన్సిపాల్ ఒక్కుల సదానందం మాట్లాడుతూ...మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం కళాశాల ప్రాంగణంలో పూల మొక్కలు నాటడం, చెత్తాచెదారాన్ని తీసివేసి ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడం జరిగిందని, అలాగే పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమాజానికి సూచిక అని అన్నారు. కళాశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. స్వాతి, స్టూడెంట్ కౌన్సిలర్ పర్వీన్ బేగం, రవి కిరణ్, చొప్పరి శ్రీనివాస్, రియాజ్, సరిత, సురేందర్, బి శ్రీను, భార్గవి ,సాదిక్ అలీ, కిరణ్ కుమార్ ,నవీన్, సృజన, నాగేశ్వరరావు, బుడమ రవి, శ్రవణ్ కుమార్ ,అఫ్రోజ్, యాకన్న, భాగ్యలక్ష్మి, లక్ష్మీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి

### వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ దిశానిర్దేశం

### నిర్లిప్తంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరిక

### రైతు ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని వెల్లడి

### అన్నదాతకు నష్టం చేకూర్చే డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశం

### చీడపీడలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన శాస్త్రవేత్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



మరో నెల రోజుల్లోపు పంట దిగుబడులు చేతికి అందనున్న ప్రస్తుత తరుణంలో చీడపీడల బెడదతో రైతులు నష్టపోకుండా సస్యరక్షణ చర్యలపై వారికి అవగాహన కల్పించాలని శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన ఏకధాటి వర్షాలతో వాతావరణ పరిస్థితులలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా పంటలకు దోమపోటు, ఆకుముడత వంటి తెగుళ్లు, చీడపీడలు సోకే ప్రమాదం ఉండడడంతో, వాటి నివారణ కోసం ముందస్తుగానే చర్యలు చేపట్టేందుకు వీలుగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను ఈ సమావేశానికి ఆహ్వానించగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆయా పంటలకు ఎలాంటి చీడపీడలు సోకే అవకాశం ఉంది, వాటి బారి నుంచి పంట దిగుబడిని కాపాడుకునేందుకు పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాత్రవేత్తలు కీలకమైన సూచనలు చేశారు. రానున్న మూడు రోజులలో మరోమారు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటలకు నష్టం వాటిల్లకుండా చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 4.29 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, అందులో 85 శాతానికి పైగా సన్నరకం ధాన్యం సాగు చేస్తున్నారని అన్నారు. భారీ వర్షాల వల్ల వరి పంటకు ఉద్ధృత స్థాయిలో చీడపీడలు సోకే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏడీఏలు, ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, ఇతర వ్యవసాయ అధికారులు అందరు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో భేటీ అయ్యి వారికి సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని హితవు పలికారు. జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా చీడపీడల వల్ల దిగుబడులు కోల్పోయి నష్టపోకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లిప్తంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా చీడపీడల కారణంగా రైతులు నష్టపోతే, సంబంధిత వ్యవసాయ అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. అదే సమయంలో రైతుల ప్రయోజనాలు కాపాడడమే ధ్యేయంగా పని చేసే వ్యవసాయ అధికారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు నష్టం చేకూరేలా వ్యవహరించే ఎరువులు, విత్తన దుకాణాల డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలతో పాటు, అవసరం లేకపోయినప్పటికీ అధిక లాభార్జన కోసం ఎక్కువ పరిమాణంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు రైతులకు అంటగట్టే డీలర్లపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా ఎరువులు, క్రిమిసంహారక దుకాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు సైతం దుకాణ డీలర్లను సంప్రదించకుండా, పంటలకు ఏవైనా చీడపీడలు సోకితే వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించాలని హితవు పలికారు. వారి సలహాలు, సూచనలను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పురోగతిలో పయనించాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు, పిచికారీ మందులు వాడి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, భూసారాన్ని కోల్పోకూడదని జాగ్రత్తలు సూచించారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ, అన్నదాతలు పూర్తి స్థాయిలో దిగుబడులు పొందేలా వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. చీడపీడలు, తెగుళ్ల వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పంటల మార్పిడి, స్వల్పకాలిక దిగుబడిని అందించే పంటలతో సమకూరే లాభాల గురించి అన్నదాతలకు అవగాహన కల్పించాలన్నారు. శాత్రవేత్తలు తెలియజేసిన సస్యరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, శాస్త్రవేత్తలు డాక్టర్ బాలాజీ నాయక్, రాజ్ కుమార్, దివ్య, ఏ.డీ.ఏ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ మహిళ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మర్యాదపూర్వకంగా కలిశారు. టిపిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, గాజుల సుజాత, కావేరి పద్మ, అపర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడా దుస్తులు అందజేసిన రిటైర్డ్ ఎంఈఓ రవీందర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లి మండల రిటైర్డ్ ఎంఈఓ రవీందర్ ఆలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. నేటి నుంచి ఆలూరు మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించి ఈ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైన ఆలూరు జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు ఆయన క్రీడా దుస్తులు అందజేసి దాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో రాణించిన విధంగా అదే స్ఫూర్తితో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ కు సుమారు 40 జతల క్రీడా దుస్తులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు దాతగా ముందుకు వచ్చి క్రీడా దుస్తులు అందజేసిన రిటైర్డ్ ఎంఈఓ అరవింద్ కు పాఠశాల తరఫున, అదేవిధంగా గ్రామ అభివృద్ధి కమిటీ తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, శివ రెడ్డి, గణేష్, నరేందర్, రాం ప్రభు, హనుమాన్లు, సుబ్బారెడ్డి, ప్రశాంత్, సుమలత, అశ్వక్ అహ్మద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

### పరిశీలకులు అబ్దుల్ హమీద్ సూచన

### కలెక్టర్ తో కలిసి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఎస్ఎస్ఆర్ - 2025 లో భాగంగా ఓటరు జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయం నుంచి పరిశీలకులుగా విచ్చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ కేంద్రాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు, స్వీప్ కార్యకలాపాలు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 26 నాటితో గడువు ముగియనున్న దృష్ట్యా ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని, 100 శాతం సర్వే పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసిన బీఎల్ఓలను అవసరం ఉన్న చోట ఇతర పోలింగ్ కేంద్రాలలో సర్వే కోసం సర్దుబాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు, చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే, పక్కాగా నిర్ధారణ చేసుకుని బీఎల్ఓ యాప్ ద్వారా మార్చాలని సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి, ఐ.టీ టూల్స్ ద్వారా సరి చేయాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికే ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే, తదుపరి అభ్యంతరాలకు అంతగా ఆస్కారం ఉండదని అన్నారు. ప్రతి ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు హక్కు ఉంది అనే వివరాలు తప్పనిసరిగా తెలిసేలా బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లచే అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యా సంస్థలు, సామాజిక మాధ్యమాలు, బస్టాండులు తదితర రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ఎస్ఎస్ఆర్-2025 అని మార్కింగ్ చేయించాలన్నారు. 15 వందలు ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అలాంటి చోట కొత్తగా మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలైతే ఒకే ప్రదేశంలో రెండుకు మించి పోలింగ్ స్టేషన్లు ఉండకూడదని, పట్టణ ప్రాంతాల్లో 4 పీ.ఎస్‌లకు మించి ఒకే లొకేషన్ లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిశీలకులు అబ్దుల్ హమీద్ సూచించారు. ఓటరు జాబితాలో ఫోటో, చిరునామా సరిగా ఉందా లేదా అన్నది ఒకటికి రెండు పర్యాయాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్ తదితర వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్నది ముందుగానే పరిశీలించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని సూచించారు. బూతు లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం కు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా మెయింటైన్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఎస్ఆర్ - 2025 కార్యక్రమాల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఓటరు జాబితా సవరణ, స్వీప్ ఆక్టివిటీస్, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, తదితర వాటికి సంబంధించి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలకులు అబ్దుల్ హమీద్ కు వివరించారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి ఓటరు జాబితా సవరణ తీరును పరిశీలకులు హమీద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, బీఎల్ఓలు, సూపర్వైజర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతి, కిరణ్మయి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సహాయ ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## 10 సం. బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో నిరుపేదలుగానే మిగిలిపోతున్నారు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పెద్ది వెంకట రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత పది సంవత్సరాలుగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పాలనలో నిరుపేదలు నిరుపేదలుగానే మిగిలిపోతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పెద్ది వెంకట రాములు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల 80 క్వార్టర్స్ శాఖ 2 మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి రేఖ చేతుల మీదుగా జండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు అందాల్సిన పథకాలు అందకుండా చేసుకోవడానికి, తినడానికి తిండి ఉండడానికి ఇల్లు లేక నిరుపేదలు నిరుపేదలుగానే మిగులుతున్నారని ఆయన అన్నారు. ఉన్నోడు ఇంకా ఉన్నోడిగా పెరుగుతున్నారని దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడంతో పాటు నిరుపేదలకు ఉపయోగపడే పథకాలు ప్రైవేటీకరణ చేయడంతో పేదలు అనేక ఇబ్బందులకు పడుతున్నారని, రామున్ని రాజకీయంలోకి లాగి ప్రజాసమస్యలను మరుగు పరుస్తున్నారన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల్ని పట్టించుకొని ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, చేసుకోవడానికి చేతినిండా పని ఉండే విధంగా పథకాలను అమలు జరిపి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. అలాగే సభను ఉద్దేశించి జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత మాట్లాడుతూ... ఈ శాఖ పరిధిలో సిసి రోడ్లు వీధిలైట్లు మురికి కాలువలు మంచినీటి కలెక్షన్లు ఈశ్రం కార్డులో పింఛన్లు, జీవన జీవో నెంబర్ 58 కింద ఇంటిలోని కోసం ఆన్లైన్లో ఇలా స్థానికంగా ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ దృష్టికి వచ్చిన సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పనిచేసి సాధించుకున్న విజయాలు కూడా ఉన్నాయి కాబట్టి రేపు రానున్న రోజుల్లో నిరుపేదలకు అందవలసిన పథకాలు అందకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రేఖా, సునీత, జ్యోతి, ఫిరంగి బాయి, జ్యోతి, సత్యశీల, సోనీ, శాలు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
20-09-2024


# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో బిజేపి కేంద్ర మంత్రి బిట్ట, మార్వాలో దిష్టిబొమ్మలు దగ్ధం

**ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలి**

**ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భారత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసనగా లియాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడు నోముల తరుణ్‌తో పాటు ఇతర నాయకులు కార్యకర్తలు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కేంద్ర మంత్రి రవణీత్ సింగ్ బిట్టు, తర్వీందర్ సింగ్ మార్వాల దిష్టిబొమ్మలను తగల పెట్టుతూ వారికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా ఎత్తున నినాదలు చేశారు, భేషత్తుగా వారు రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ ప్రతిపక్ష యువ నేత రాహుల్ గాంధీ ఇటీవల మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ విమర్శించడం వారి స్థాయికి తగదని వారన్నారు. భారతీయ జనతా పార్టీ వాట్సప్ మీడియా వస్తున్న వ్యాఖ్యలకు అనుకరిస్తూ వ్యాఖ్యానించడం శోచనీయమని వారి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాహుల్ గాంధీ వ్యక్తిత్వం, రాజకీయ చతురత, వివిధ రకాల ప్రజల కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఖ్యాతి పొందు తున్న వారం చూసి ఓర్వలేక రాహుల్ దానిపై విమర్శలు చేయడం వారికి స్థాయి తగలదని వారు గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి భేషత్తుగా క్షమాపణ చెప్పకపోతే దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టంగాక పోలీస్ స్టేషన్లో కేసులు పెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యక్తిత్వం చూసి నేర్చుకోవాల్సింది పోయి విమర్శిం చడం వారి అనైతిక చర్యలకు నిదర్శనమని హెచ్చరించారు. భవిష్యత్తులో బిజెపి నాయకులు వారి ఇష్టానుసారం కాంగ్రెస్ పార్టీ కానీ రాహుల్ గాంధీ గాని విమర్శిస్తే సహించేది లేదని మరోమారు హెచ్చరించారు. అంతే గాక దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి ప్రజల్లో పెరుగు తున్న ఆదరణను చూసి తట్టుకోలేకపోతున్నానారన్నారు. ఈ దిష్టిబొమ్మ దగ్ధం, నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి శరత్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, ఆర్య యశ్వంత్ సాయి, సందీప్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యునిస్టు బక్కిరెడ్డి

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు భాగం హేమంతరావు**



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండాచేతపట్టిన అవులూరి బక్కిరెడ్డి ఆదర్శ కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతీయ సమితి సభ్యులుభాగం హేమంతరావు అన్నారు. కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి వేముల జానకిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కోమట్లగూడెం ఆభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజా స మన్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు వరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. బ్రతికినంతకాలం ఎర్రజెండాని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండల కార్యవర్గ సభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు బక్కిరెడ్డి స్మారక స్థూపాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్తో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్రసమితిసభ్యులు జుమ్ముల జితేందర్ రెడ్డి,కొండపర్తి గోవిందరావు, తోటరామాంజనేయులు, ఏరీరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు జిల్లాసమితి సభ్యులు పగిడిపల్లి ఏసు, కూచిపుడి రవి, మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, జబ్బారి మహేష్, నాయకులు వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్, కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్,బండెల నాగార్జున, లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, సీపీఐ మండల నాయకులు పండి నాగేశ్వరరావు, పండి పుల్లయ్య చాట్ల మురార్జీ, రామిరెడ్డి షేక్ ఫుల్లా సాహెబ్, షేక్ సైదులు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, పది మల వెంకటనర్సయ్య బారాన నాయకులు చాట్ల సురేష్,చాట్ల భగవాన్ ప్రజానాట్యమండలి సభ్యులు కన్నెబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జెన్కో ఏఈగా శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థి సరికొండ సూర్య గణేష్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన సరికొండ సూర్య గణేష్ రాజు 2017- 18 విద్యా సంవత్సరంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ నందు పదో తరగతి లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులైనారు. పాఠశాల ఫౌండర్ ఇనుకుల దివాకర్ రెడ్డ ప్రోత్సాహంతో డిప్లమా నందు ఈఈఈ లో ఉత్తీర్ణత సాధించి ,బీటెక్ పూర్తి చేసినారు. మొదటి ప్రయత్నంలోనేటీఎస్ జన్కోలో ఏ ఈ గా ఉత్తీర్ణత సాధించారు. కృషి ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపించిన సూర్య గణేష్ రాజుకు పాఠశాల ఫౌండర్ గారైన ఇనుకుల్ల దివాకర్ రెడ్డి అభినందనలు తెలియజేసినారు. పాఠశాల కరస్పాండెంట్ వాహిని , సుధాకర్ రెడ్డి , తిరుపతి రెడ్డి గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియ పరుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభినందించారు.

# ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... పోచారం గ్రామానికి చెందిన ఒడ్డెటి పూజిత(33) అనే మహిళ ఒంటరిగా నివసిస్తుందని, బుధవారం రాత్రి యధా విధిగా ఇంట్లో పడుకున్న మహిళ ఉదయం వరకూ లేవక పోవడంతో స్థానికులు తలుపు తీసి చూడగా ఇంట్లో ఉరి వేసుకుని వేలాడుతున్నట్లు కనబడడంతో కాలనీ వాసులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వంశీకృష్ణ రెడ్డి శవాన్ని పరిశీలించారు.పూజిత భర్త మృతి చెందిన నాటినుండి ఆర్థిక ఇబ్బందులు కుమారుని పోషణ, ఒంటరిగా ఉండడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొన్నట్లుగా మృతురాలి సోదరి ఎడిగే గిర్మవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలి

**గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు ఉత్తమ సేవలు అందించాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు వైద్య సిబ్బంది సాధారణ ప్రసవాలు చేసేందుకు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత కె.జెండాకి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ బొమ్మలరామారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పేషంట్లకు డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు, రోగుల సౌలభ్యం కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందుల స్టాక్ రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు చిత్తశుద్ధితో సేవలు అందించడమే గాక, ప్రసవాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సత్వర వైద్య సేవలు అందించి సాధారణ ప్రసవాలను చేసేందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. షష్ఠ చికిత్స చేసుకోకుండా చేసే సహజ ప్రసవాల వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆయన వైద్య సిబ్బందితో కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు ప్రజలతో కోరాలని,అవసరమైన చోట ఇంటింటి సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిహాలించారు. వెంట తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

**పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి**

**పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమాజానికి సూచిక..**

**ప్రిన్సిపాల్ సదానందం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జాతిపిత మహాత్మా గాంధీ 150 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో పూల మొక్కలు నాటడం, చెత్తాచెదారాన్ని తీసివేసి ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడం జరిగిందని, అలాగే పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమాజానికి సూచిక అని అన్నారు. కళాశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. స్వాతి, స్టూడెంట్ కౌన్సిలర్ పర్వీన్ బేగం, రవి కిరణ్, చొప్పరి శ్రీనివాస్, రియాజ్, సరిత, సురేందర్, బి శ్రీను, భార్గవి ,సాదిక్ అలీ, కిరణ్ కుమార్ ,నవీన్, సృజన, నాగేశ్వరరావు, బుడమ రవి, శ్రవణ్ కుమార్ ,అఫ్రోజ్, యాకన్న, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అక్రమాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలి

**దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ దామోదర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ ప్రమాణాల సంస్థ కార్యక్రమాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. నిజామాబాద్ లోని ఇందూర్ కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారులకు కల్పించిన హక్కులను కాపాడడానికి వినియోగదారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ ప్రమాణాల సంస్థ ముఖ్యపాత్ర వహిస్తుందని అన్నారు ముఖ్యంగా బి ఐ ఎస్ రూపొందించిన యాప్ ను ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో బి ఐ ఎస్ క్లబ్ ఏర్పాటు చేసి వినియోగదారుల చట్టం గురించి, భారతీయ ప్రమాణలా సంస్థ గురించి విద్యార్థి దశ నుంచి తెలుసుకోవడానికి అవకాశం కల్పించాలని అన్నారు. వినియోగదారులు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేస్తున్న వివిధ రకాల వస్తువులు, సరుకుల నాణ్యత ధృవీకరణకు 380 ఉత్పత్తులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ తప్పనిసరి చేసిందని డాక్టర్ దామోదర్ తెలిపారు. 380 రకాల ఉత్పత్తులలో చిన్న పిల్లలకు ముఖ్య ఆహారమైన పాలపొడి, కొన్ని రకాల వంటనూనెలు, వనస్పతి, త్రాగు నీరు, బంగారు ఆభరణాలు, సిమెంట్ లాంటివి ఉన్నాయని ఆయన అన్నారు. కాబట్టి వినియోగదారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అపుడే నకిలీ, నాసిరకం మోసాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాల కొనుగోలు లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హల్ మార్కింగ్ ముద్ర ఉన్న నగలనే కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రాదాన్యత తెలిపే పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వియన్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, గడప రవి కుమార్, బానోత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని వెంటనే ప్రతి విద్యార్థి డేటాను పూర్తి స్థాయిలో కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి విద్యార్థి పూర్తి సమాచారం యుడైస్ లో కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులను తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు బోధన చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజ్ఞావంతులైన ఎంపీసీ, బిపిసి విద్యార్థులను గుర్తించి ఎంసెట్ కు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా చూడలన్నారు. ప్రతి విద్యార్థి వారి జ్ఞానాన్ని, స్థాయిని గుర్తించి వారికి అనుగుణంగా బోధన జరగాలని అన్నారు. కళాశాలల్లో మొక్కలను పెంచడం పై శ్రద్ధ వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. కళాశాల కార్యాలయ సిబ్బంది ప్రతి విద్యార్థితో స్కాలర్షిప్ ఆన్లైన్ చేయించి బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ శాఖలకు వెంట వెంటనే ఫైల్ పంపించాలని ఆదేశించారు. బాలుర కళాశాల (ఖిల్లా) ప్రిన్సిపాల్ కాలిక్ పాషా, మక్లూర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, ఐలపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, ఆయా కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సమ్మె

**సమ్మెను ప్రారంభించినసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్**

**ఆరోగ్య మిత్రలకు డేటా ప్రోసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి**

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపట్టారు. ఈ సమ్మెను సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేతనాల పెంపుదల కోసం ఆరోగ్యమిత్రాలు ఈరోజు నుండి సమ్మెను ప్రారంభించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలు తమ వేతనాలు పెరగాలని ఆరు మాసాలుగా పోరాటం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆగస్ట్ 6వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చారని, గత 45 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అనివార్యమైన పరిస్థితుల్లో తేదీ సెప్టెంబర్ 19న హైదరాబాదులో ట్రస్ట్ బిల్డింగును వందలాది మంది ఆరోగ్యమిత్రాలు ముట్టడిస్తా ఉన్నారు. విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సెప్టెంబర్ 19న మధ్యాహ్నం సెక్రటేరియట్ కు యూనియన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు. మళ్ళీ సాయంత్రం 6 గంటలకు మినిస్టర్ క్వార్టర్స్ లో చర్చిద్దామని చెప్పడంతో అక్కడ కాలయాపన చేశారు మరోపక్క వివిధ జిల్లాల నుంచి వెళ్లిన ఆరోగ్యమిత్రాలు ట్రస్ట్ బిల్డింగ్ ని ముట్టడిస్తూ అక్కడే బైటయించారు. వందల మంది మహిళలు అక్కడే బయటాయించి నిరసన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం మంత్రులు నిమ్మకు నీరెత్తినట్టు సమస్యను పరిష్కారం చేయకుండా వాయిదా వేయడం అందుకే నిజామాబాద్ జిల్లాలో సమ్మె ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని నూర్జహాన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ గౌడ్, శ్రావణ్, విజయ్, అంబికా, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
20-09-2024
4

## జడ్పిహెచ్ఎస్ కల్లెడ విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ దుస్తుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

కల్లెడ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ దుస్తులను అందజేశారు. కల్లెడ గ్రామానికి చెందిన ఎర్ర భూమన్న జ్ఞాపకార్థం చిన్న మల్లయ్య 12 జతలు మరియు కీర్తిశేషులు బండారి నిహాన్స్ జ్ఞాపకార్థం మధు 12 జతలు, కొమరే లక్ష్మి జ్ఞాపకార్థం శివ య్య 11 జతల మార్చ్ ఫాస్ట్ దుస్తులను పాఠశాల విద్యార్థులకు అందజేసినట్లు పాఠశా ల ఫిజికల్ డైరెక్టర్ పింజ సురేందర్ తెలియజేశారు. దాతల చేత స్వీకరించిన క్రీడా దుస్తులను కల్లెడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామోజీ నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, బండారి మధు, శివయ్య, మాజీ ఉపసర్పంచ్ మనీష్ గౌడ్, బిజెపి నాయకుడు ప్రళయ్ తేజ, మల్లేష్ , విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వినాయక చవితి మిలాద్ ఉన్ నబీ పండుగలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు, అదేవిధంగా మిలాద్ ఉన్ నబీ పండుగల నిర్వాహణకు సహకరించిన ప్రతీ ఒక్కరికి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నవరాత్రి ఉత్సవాలు, మిలా ద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలు శాంతియుత వాతా వరణంలో ప్రజలందరూ జరుపుకోవడం సంతోషక రమైన విషయం అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో దాదాపు 6000 గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9, 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేశారన్నారు. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే ఈనెల 16న మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిజామాబాద్ కమీషనరేట్ అంత 20 ప్రదేశాలలో ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేశారని తెలిపారు. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి పద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేశారని, ఈ సంవత్సరం నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేసా మన్నారు. ఈ అన్ని వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు, అన్ని మతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగిందన్నారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ గ్రామ పంచాయతి, మున్సిపాలటి, అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్, ఎన్. సి.సి, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించారు. అదేవిధంగా పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ సహకరించాలని తెలిపారు. ఈ శు భ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## చెరువులు, కుంటలు, నాళాలపై అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి



### బుర్ర ఉపేంద్ర సాహు- బి.ఎస్.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం

ఖమ్మం పట్టణంలో చెరువులు, కుంటలు, నాళాలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణం, అంబేద్కర్ చౌరస్తాలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావుఅధ్యక్షతన నిర్వహించిన నిరసన - ప్రదర్శనకార్యక్రమంలో ఉపేంద్ర సాహు మాట్లాడుతూ ఖమ్మం పట్టణ పరిసర ప్రాంతాలైన లకారం చెరువు, దంసలాపురం చెరువు, ఖానాపురం చెరువు, కుంటలు, నాళాలు, అలుగులపై అక్రమంగా గత బి.ఆర్ఎస్ పార్టీ నేతలు, మరియు అధికార కాంగ్రెస్ పార్టీ నేతల అండదండలతో భూ కబ్జాదారులు యదేచ్ఛగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు. చెరువులతోపాటు పట్టణంలోని నాళాలపై కూడా అక్రమ నిర్మాణాలు చేయడం వల్ల తీవ్రమైన వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో నీళ్లు బయటకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మున్నేరు వరదలతో దానవాయిగూడెం కాలనీ, కరుణగిరి, సాయి కృష్ణ నగర్, వెంకటేశ్వర నగర్, బొక్కల గడ్డ, మోతి నగర్ కాలనీలు, బస్తీలలోకి వరద రావడంతో ఆ ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని, ఇండ్లు ఖాళీ చేశారని అన్నారు. వరదలలో ఇండ్లతో పాటు సమస్తం కోల్పోయి, కట్టుబట్టలతో రోడ్డునపడితే ముఖ్యమంత్రి పర్యటించి కంటితుడుపు చర్యగా కేవలం 16,500/- ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలు మొత్తం పేద ప్రజలే కాబట్టి కుటుంబానికి 2,00,000/- (రెండు లక్షలు) రూపాయల నష్ట పరిహారంతో పాటు ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని చెరువు అలుగులని ఆక్రమించి న్యూ విజన్ విద్యాసంస్థల బిల్డింగ్ నిర్మాణం చేపట్టడంతో కవిరాజు నగర్ ముంపుకి గురైందని అన్నారు. వైరా రోడ్ మొత్తం చెరువుని తలపించేలా నీటితో నిండిందన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు హైదరాబాద్ లో హైడ్రా తరహాలో ఖమ్మం లో చెరువులు, కుంటలు, నాలాలపై ఉన్న ఆక్రమణ లని తొలగించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. లేని పక్షంలో అక్రమ నిర్మాణాలను తొలగించేంత వరకు బహుజన్ సమాజ్ పార్టీ ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడుతుందని అన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్ కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఎం. పుల్లయ్య, అయితగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపోగు విజయ్, జిల్లా కార్యదర్శులు బి. ఉపేందర్, దారెల్లి రమేష్, ఆదూరి కోటయ్య, మహిళా నాయకురాలు గంజాయి కుమారి, యూ. నవీన్, డి. రాజశేఖర్, ఆర్. రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన ఎర్రదండు గ్రామ శాఖ మహాసభలు

### అమరవీరుల సాక్షిగా పార్టీని ముందుకు తీసుకెళ్తాం

### కులం మతం పేరుతో బిజెపి ప్రజలను మోసం చేస్తుంది

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మతం కులం పేరుతో బిజెపి ప్రజలను మోసం చేస్తుందని అయోధ్యలో బిజెపి పార్టీ1 లక్ష 60 వేల ఓట్ల తేడాతో ఓడిపోయిందని పొన్నం వెంకటేశ్వరరావు,అన్నారు.మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో గురువారం సిపిఎం శాఖ మహాసభలు సిపిఎం సీనియర్ నాయకులు ఏడునూతల లక్ష్మణరావు, అధ్యక్షతన జరిగిన శాఖ సభల్లో ముందుగా గ్రామంలో అమరవీరుల స్థూపాల వద్ద అమరవీరులకు జండా ఎగరవేశారు. అనంతరం సీతారాం ఏచూరి ప్రాణం లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచి మాదినేని నారాయణ పథకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృష్ణమూర్తి, జొన్నలగడ్డ రామయ్య, ఎర్రబోయిన నాగేశ్వరరావుకు, సత్తెనపల్లి రామకృష్ణకు, ఘనంగా పూలువేసి నివాళు లర్పించారు.ఇండియా కూటమిలో ముఖ్యపాత్ర పోషించారని ఏచూరి బ్రాహ్మణ కుటుంబం అయిన కానీ జాతీయస్థాయిలో ఓ గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారని మూడుసార్లు గోల్డ్ మెడలిస్ట్ వచ్చిందని ఇండియా కూటమిలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా బి వి కే మేనేజర్ పొన్నం వెంకటేశ్వరరావు ,చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయినా కానీ ఏ ఒక్కటి కూడా హామీలు నెరవేర్చలేదని రుణమాఫీ పై రైతులు ఆగ్రహం చెందుతున్నారని ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తా అని చెప్పి మాట తప్పారని అన్నారు.గత ప్రభుత్వంలోనే కాంట్రాక్టర్లు లక్ష రూపాయలు బిల్లులు రాక అనేక ఇబ్బందులు వ డు తు న్నా ర ని. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు మాట తప్పే ప్రభుత్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ ఆరు గ్యారెంటీలు సరైన పద్ధతులు అమలు చేయలేదని అన్నారు. ఈమాట్లాడుతూ. గ్రామంలో పార్టీ కార్యకర్తలు పార్టీ ఏ పిలుపునిచ్చిన పార్టీకి సైనికుల పని చేయాలని గోవిందపురం ఎల్ గ్రామం మధిర నియోజకవర్గం లో బోనకల్ మండలంలో గుర్తింపు పొందిన గ్రామమని కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు హామీలు అమలు చేసి చేతులు దులుపుకున్నారని భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీలు రాజ్యం ఏర్పడుతుందని మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి సిపిఎం పార్టీ ఎంపీపీ జడ్పీటిసి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని రేపు జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో గతం కంటే ఇప్పుడు యూత్ వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని సైనికుల పార్టీకి పనిచేయాలని ఎర్ర బోయిన నాగేశ్వరరావు సాక్షిగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరాలని తెలియజేశారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిలను ఎన్నుకున్నారు

### నూతనంగా ఎన్నికైన శాఖ కార్యదర్శులు

తమ్మారపు లక్ష్మణ్, పొన్నం రాంబాబు, కోట కాటయ్య, నల్లమోతు వాణి, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మధిర మండల నాయకులు పాపినేని రామ నరసయ్య బంధం శ్రీనివాసరావు కందికొండ శ్రీను కిలారు సురేష్ మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత మాజీ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య కళ్యాణపు బుచ్చయ్య కళ్యాణపు శ్రీనివాసరావు, వివిధ శాఖల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత ఢీకొండ అన్నయ్య భవనం కూల్చివేత



### అనుమతి ఒకచోట నిర్మాణం మరోచోట..ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

### ముందుగానే నోటీసులు ..భారీగా పోలీసుల మోహరింపు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టిన భవనాల కూల్చివేతలు మొదలయ్యిందా. హైదరాబాద్ తరహాలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా లాంటి కొరడా ఝులిపించనున్నారా అనే వాదనలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ తరుణంలోనే జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో ని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కు పాదం మోపుతూ, మున్సిపాలిటీలో ని సర్వేనెంబర్. 42 లో అక్రమ నిర్మాణాలను పోలీసుల సహాయంతో మున్సిపల్, రెవెన్యూ అధికారులు కూల్చి వేస్తూ, బిఆర్ఎస్ నాయకుడు ఢీకొండ అన్నయ్య భవనా న్ని గురువారం కూల్చివేశారు. కాగా అన్నయ్య భవనం నిర్మాణానికి అనుమతి ఒకచోట ఉండగా నిర్మాణం మరోచోట జరిగింది. డీకొండ అన్నయ్య సర్వేనెంబర్.40 లో ఇంటి నిర్మాణానికి అనువ ుతి తీసుకున్నప్పటికీ ప్రభుత్వ భూమైన సర్వేనెంబర్. 42 లో జి ప్లస్ త్రీ భవనం నిర్మించాడు. ఈ విషయమై ఏడాది నుండే అధికారులు నోటీసులు అందజేశారు. దీనిపై కోర్టుకు వెళ్లి అన్నయ్య స్టే తెచ్చుకున్నాడు. స్టే ఉన్నప్పటికీ అన్నయ్య మెల్లమెల్లగా నిర్మాణం జరుపుతుండడంతో మున్సిపల్ అధికారులు మరోసారి నోటిసులు జారీ చేసి, గురువారం భవనాన్ని కూల్చివేశారు. సర్వేనెంబర్. 42 లో అక్రమంగా నిర్మాణాలు చేసిన ఇంటి యజమానులకు మున్సిపల్ అధికారులు ముందుగానే నోటీసులు అందజేశారు. ముందస్తు ప్రణాళికతో ఇంటి యజమానికి గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి బంధువుల ఇంటి వద్దకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేతల వద్ద పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సముదాయానికి వెళ్లే రహదారి కావడంతో పెద్ద సంఖ్యలో జనాలు గుమ్మిగూడారు.

## కూకట్‌పల్లి జర్నలిస్టుల సమక్షంలో న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సాయి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియ జేసిన పాత్రికేయుల బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మంచి తనానికి మారు పేరైన న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దినపత్రిక ఎడిటర్ భాసూరి సాయి జన్మదిన వేడుకలు, కూకట్ పల్లి న్యూస్ ఎక్స్ ప్రెస్ విలేకరి షబ్బీర్ ఆధ్వర్యంలో గురువారం కూకట్పల్లి లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి న్యూస్ ఎక్స్ ప్రెస్ విలేఖరి షబ్బీర్ మాట్లాడుతూ, రాసే ప్రతి అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటుపడుతూ, సమాజానికి తమవంతు భాద్యతగా తీసుకోని మంచిని కోరే నిఖార్సైన మనిషి, నిజాన్ని నిర్భయంగా తన పెన్నునే గన్నుగా మార్చి పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న భాసూరి సాయికి ఈ సందర్భంగా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కూకట్‌పల్లి సీనియర్ పత్రికా విలేఖర్లు శ్యామ్ సుందర్, ఓదెలు, నగేష్, అంజిబాబు, నాగరాజు, ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్జిఎఫ్ జిల్లాస్థాయి యోగా ఎంపిక పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని బురద గూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 24న అండర్ 14,17 బాల బాలికలకు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల వారు జిల్లా స్థాయి యోగా శిక్షణ ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య, యోగా కన్వీనర్ ఈగ కనకయ్య, కో కన్వీనర్ అంబాల కల్పన లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యోగ ఎంపిక విధానంలో ప్రతి విభాగంలో ప్రధానంగా ఐదుగురు క్రీడాకారులను, ప్రతి విభాగంలో ఆర్టిస్ట్ యోగ ఒక్కొరిని, రిథమిక్ యోగ ఒక్కొరిని, మొత్తం 7గురు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపిక విధానంలో ఏ గ్రూప్ నుండి ఒక ఆసనం తీసుకొనబడుతుందని, బి గ్రూప్ నుండి ఒక ఆసనం, సి గ్రూప్ నుండి 2 ఆసనాలు, వ్యక్తిగతంగా వచ్చిన వారికి ఏవేని రెండు ఆసనాలు ప్రదర్శించాలని తెలిపారు. రెండు ఆసనాలపై సిలబస్ లో ఉండని వాటిని మాత్రమే ప్రదర్శించాలని సూచించారు. ప్రధాన 5 టీంలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు పైన తెలిపిన 6 ఆసనాలు ప్రదర్శించాలన్నారు. పూర్తి వివరాలకు పాఠశాల పిఇటి కుమార్ సెల్ నెంబర్ 9948608598, యోగ మాస్టర్ రోహిత్ సెల్ నెంబర్ 7680873626 లను సంప్రదించాలని సూచించారు. పోటీలకు హాజరయ్యే బాలబాలికలు యోగ మ్యాట్ తో పాటు లంచ్ బాక్స్ ను వెంట తీసుకురావాలన్నారు.

## కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి



### టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో వచ్చిన లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్), బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ లు డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏరియా జిఎం జి దేవేందర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మేడిపల్లి సంపత్, జే రవీందర్ లు మాట్లాడుతూ, సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరం మునుపెన్నడూ లేని విధంగా 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించి, రికార్డు నెలకొల్పిందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం గడిచి ఆరు నెలలు కావస్తున్నా వాస్తవ లాభాలు ప్రకటించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. వెంటనే లాభాలను ప్రకటించి, అందులో నుంచి 35 శాతం లాభాల వాటా ను కార్మికులు అందజేయాలని డిమాండ్ చేశారు. గతానికి భిన్నంగా ఈ సంవత్సరం ఇప్పటికీ లాభాలు ప్రకటించకపోవడం వల్ల కార్మిక వర్గం అయోమయానికి గురవుతుందన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఎప్పుడు చెల్లించే విధంగా లాభాల వాటాను ఈ నెలాఖరు వరకు ప్రకటించాలన్నారు. లేని పక్షంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొత్తగూడెం, హైదరాబాద్ లో ధర్నా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజున మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహి ంచారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారులు చేయవలసిన కార్యాచరణ, విధుల నిర్వహణ, ఎన్నికల నియమావళికి అందరూ కట్టుబడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, ఎంపీఓ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 20-09-2024


## టాటాఏస్ ఢీకొని వ్యక్తికి గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




అతివేగంతో వెళుతున్న టాటాఏస్ వాహనం ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న ఓవ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లికొండ శంకర్ అనే యువకుడు తన ఇంటి నుండి టీవీఎస్ ద్విచక్ర వాహనంపై వెళుతూ ఉండగా ఎడపల్లి మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బోధన్- నిజామాబాద్ ప్రధాన రహదారిపై నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళ్తున్న టీఎస్ 16యూఏ 0745 నెంబర్ గల టాటాఏస్ వాహనం ఢీ కొట్టింది.దీంతో ద్విచక్రవాహనంపై నున్న పల్లికొండ శంకర్ ఎగిరి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఘటనను గమనించిన స్థానికులు తీవ్రగాయలపాలైన శంకర్ ను హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



ప్రభుత్వ భూమిని కాపాడాలని నాగులవంచ గ్రామపంచాయతీ 11వ వార్డులో ఉన్న హిందూ ,ముస్లింల పవిత్ర దర్గా చుట్టూ ఉన్న సిసి రోడ్డుని ఆక్రమించుకొని గది నిర్మించి దర్గా పవిత్రతని దెబ్బతీస్తున్న షేక్ బాషా పై విచారించి చర్యలు తీసుకోవాలని,ఎస్.కె హుస్సేన్బి బి ఇంటి నుండి వెళ్లే మురికి కాలువపై నిర్మించిన గదిని తొలగించాలని, అధికారులకు తెలియజేసినందుకు మాపై కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టాడని ,వాటిని ఎత్తివేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎస్కే సొందు సాహెబ్ ,ఎస్ కే హుస్సేన్ బి, ఎస్ కే నాగుల్ మీరా ఆధ్వర్యంలో 11వ వార్డుకు చెందిన ముస్లింలు తమ పిల్లాపాపలతో నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ దర్గా పవిత్రతను దెబ్బతీసే చర్యలను భాషా సాహెబ్ చేస్తున్నాడని సి.సి రోడ్డును ఆక్రమించుకొని ఇంటి మురికి కాలనీ నీళ్లు పోనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ,ఆ ప్రాంతానికి వెళ్లే రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయని , వాటిని తొలగించాలని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు ,పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదని భాషా సాహెబ్ పై చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. కేసులను ఎత్తివేయాలని ,దర్గా పవిత్రంగా కాపాడాలని ,అక్రమంగా నిర్మించిన గదిని తొలగించాలని అప్పటివరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పినారు .మేము చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని రాజకీయ పక్షాలు, యువకులు , పెద్దలు సహకరించాలని కోరినారు .ధర్నాకు సంఘీభావం. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు, చింతకాని మండల ఇన్చార్జి కోలేటి నాగేశ్వరావు, మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనది కనుక తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పినారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించి మురికి కాల్వ పై నిర్మించిన గదిని తొలగించాలని తద్వారా ఆ ప్రాంతం ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందికి కలకుండా చూడాలని కోరినారు .అక్రమ కేసులు ప్రయోగించడం సరైంది కాదు అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వీరిని భాషా తన పలుకుబడి ఉపయోగించుకొని అనేక ఇబ్బందులు గురిచేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది అన్నారు. వాటన్నిటిపై పోలీసులు, రెవిన్యూ అధికారులు ,మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి బలహీనులకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను మా పార్టీ డివిజన్ జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చినారు .

# అన్ని వర్గాలు క్షేమంగా ఉండాలి...

**గణనాథుని కృప వల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉంది**

**ముత్తయిదువులచే కుంకుమ పూజ అభినందనీయం..**

**కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయం**

**మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్రెడ్డి అన్నారు. ఆశయాలు అతిపెద్ద కాలనీలో పేరొందిన కూకట్ పల్లి టెంపుల్ బస్ స్టాప్ లో కే.పీ. హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సతీమణి...శేరి మమతా గారి ఆధ్వర్యంలో ముత్తయిదువలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయటపడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు,అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, సుభాష్, తదితరులు పాల్గొన్నారు...

## ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పిల్లల యొక్క మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని బోనకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ కే. మధుబాబు,విద్యాశాఖ నోడల్ అధికారి దామాలా పుల్లయ్య అన్నారు. చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారం తో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల మండల స్థాయి క్రీడా కార్యక్రమాలను స్థానిక చిరునోముల హైస్కూల్ నందు వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సైమధుబాబు మాట్లాడుతూ, పిల్లలకు చదువుతోపాటు క్రీడా శిక్షణ ఎంతో అవసరమని ఈ క్రీడలలో నిరంతరం సాధన చేస్తున్నట్లయితే పిల్లలు శారీరకంగా బలవంతులుగా తయారయ్యి దాని ద్వారా మానసిక అభివృద్ధి చెందుతారని తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలలో ముందుండే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల యందు బోధనతోపాటు ప్రతిరోజు క్రీడల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి బాల బాలికలకు వేర్వేరుగా క్రీడా నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఈ మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థను అభినందించారు. ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ బోనకల్ మండలంలో అన్ని గ్రామాలలో బాలల హక్కుల కొరకు కృషి చేస్తున్నదని దానిలో భాగంగానే పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వరుసగా ఇది మూడవ సంవత్సరము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బాలికలకు, రెండవ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు జూనియర్ మరియు సీనియర్ విభాగాల వారీగా నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటుగా ప్రతి ఒక్కరికి మెడల్స్ అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో ఈద్ మిలాద్ - ఉన్ - నబి వేడుక

**పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని పీజేఆర్ నగర్ లో ఉన్న దర్గా ప్రాంగణంలో షౌకత్ అలీ మున్నా, ముజీబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లో ఉన్న దర్గా ప్రాంగణంలో ఫారూఖ్, ఖలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ముస్లిం సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ "మిలాద్-ఉన్- నబీ", ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు... ముస్లిం సోదర, సోదరీమణులకు 'ఈద్ మిలాద్-ఉన్-నబి' శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రసాద్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, మూర్తుజా, కైసర్, మల్లేష్, షాహీద్ అలీ, షకీల్ మున్నా, ఖాజా మియా, ఇంతియాజ్, మౌలానా, బషీర్, అస్లాం, అహ్మద్, సుల్తాన్, ఇక్బాల్, సలీమ్, అలీ, హాలిమ్, అంజాద్, షకీల్, పోశెట్టిగౌడ్, మహేష్, విలన్ శివ, షేక్ బీబీ, పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు..

## తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు సింగిరెడ్డి

**మాధవరెడ్డి 15వ వర్ధంతి..ఘన నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వాతంత్ర సమరంలోను తొలి దశ తెలంగాణ ఉద్యమం లోనూ సింగిరెడ్డి మాధవరెడ్డి, సేవలు మరువలేనివని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు మాధవరెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన తనయుడు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో మాధవ రెడ్డి చౌరస్తావద్ద గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమేష్ హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలోనూ తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలు లెక్క చేయక గొప్ప పోరాటం చేసిన వ్యక్తిగా మాధవరెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఇన్చార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టిపిటిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు బ్లాక్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో షానిటేషన్, పరిశుభ్రత డ్రైడేను పక్కాగా పాటించాలి

**సీజనల్ వ్యాధులు నివారణకు ప్రణాళిక ప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి**

**వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్స్ సంబంధిత అధికారులతో సీజనల్ వ్యాధులు, సానిటేషన్, వసతి గృహాల తనిఖీ, సామ్, మామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులు రాకుండా క్షేత్రస్థాయిలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించాలని, అవసరం అయిన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గ్రామాలు మున్సిపల్ లోపరిధిలో ప్రతిరోజు పక్కాగా షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని, డ్రైడేలను పాటించాలన్నారు. డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని ఫాగింగ్ చేపించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు పంచాయతీరాజ్, మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్, వసతి గృహాల ఇన్చార్జులు, క్రమం తప్పకుండా విజిట్ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం తదితర సౌకర్యాలను తనిఖీ చేయాలన్నారు.జిల్లావ్యాప్తంగా సూపర్వైజరి సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం, ద్వారా సామ్, మామ్ లలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మహిళ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కలసి పోషక ఆహారం లోపం కలిగిన సామ్, నుండి మామ్ కు తీసుకురావడానికి సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా పరిషత్ సీఈఓ నర్మదా, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, అన్ని విభాగాల సంక్షేమ హాస్టల్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బారాస నాయకుల ముందస్తు అరెస్ట్..

**సొంత పూచి కత్తు పై విడుదల....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్ కేంద్రంలో గురువారం బారాస ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. భరసా ఆది నాయకత్వం పిలుపుమేరకు ఆందోళన చేయడానికి హైదరాబాద్ వెళ్తున్న సంగతి ముందుగా గమనించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బారాస నియోజకవర్గ నాయకుడు షేక్ జుబేర్ తో పాటు నాయకులు గౌస్, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
20-09-2024


# పిడిఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

**పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**బి.నరసింహారావు**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:




హైదరాబాద్ లో సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పిడిఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవసభ, అక్టోబర్ 1న ఆల్ ఇండియా పిడిఎస్‌యు ఆవిర్భావ సభలకు విద్యార్థిలోకం అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత, నాణ్యమైన, కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హైస్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్యను ప్రైవేట్, కార్పొరేట్, సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పి.డి.ఎస్.యు. ఉద్యమించిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మెరికల్లాంటి విద్యార్థి నాయకులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జెసిఎస్), శ్రీపాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న లాంటి ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులయ్యారని గుర్తు చేశారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు కాకతీయ యూనివర్సిటీ నాయకులు అశోక్, సంగీత, అనూష, స్వాతి, నరేష్, పృధ్వి, అజహార్, రమేష్, వీరేందర్, రాజు, సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల ఏర్పాటుకు చర్యలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మంజీరా పరివాహక ప్రాంతాలలో ఇసుక క్వారీల ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం సాలూర, పోతంగల్ మండలాల సరిహద్దులలో గల మంజీరా పరివాహక ప్రాంతాలలో ఇసుక క్వారీల కోసం జిల్లా భూగర్భ జల వనరుల శాఖ, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు స్థానిక అధికారులతో కలిసి పర్యటించి స్థలాల వివరాలు సేకరించారు. సాలూర మండలంలోని మందర్న, పోతంగల్ మండలంలోని కారేగాం, సుంకిని గ్రామాల ప్రాంతాలలో ఇసుక క్వారీల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల బీమా, రైతు భరోసా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలుపనున్నారు. దీంతో పాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. చెరువుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీఓ ద్వారా మాత్రమే కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్‌టిఎల్ ఉన్న ఆక్రమణలను తొలగిస్తుంటే కొందరు అడ్డుకొని హైడ్రాకు కూల్చివేతల అధికారం లేదంటూ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్ అంశంపై మంత్రిమండలి నిర్ణయం తీసుకోనుంది.

## రుణమాఫీపై నిర్ణయం

రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఉన్న రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో వారికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు కేబినెట్ ఆమోదం కావాలి. రైతుబంధు స్థానంలో రైతుభరోసాను పంట పెట్టుబడుల కోసం ప్రవేశపెట్టనుంది. దీనికి సంబంధించిన అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రా యాలు సేకరణ చేపట్టనుంది. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్నందున వెంటనే పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తామని ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తెలిపారు. దీనిపై మంత్రిమండలి చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కులగణనను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈ కులగణన చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు కులగణనకు సంబంధించిన సర్వే మార్గదర్శకాలు మంత్రిమండలి భేటీలో ఆమోదించనుంది.

# బాపూనగర్ శివారులో గుర్తుతెలియని ద్విచక్రవాహనం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామ శివారులో ఓ గుర్తుతెలియని వ్యక్తులకు సంబంధించిన వాహనం గత మూడు రోజులుగా పడి ఉందని గ్రామస్తులు తెలిపారు. బాపూనగర్ గ్రామశివారులో టీఎస్16 ఈఎం 6453 నెంబరుగల ఆక్టీవా ద్విచక్ర వాహనం గత మూడు రోజుల క్రితం నుండి పడిఉందని, దానిని తీసుకువెళ్లడనికి ఎవరూ రావడంలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వాహనాన్ని గుర్తించిన వారు ఎడపల్లి పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.

# బోర్లం గ్రామంలో ఘనంగా గణనాధునికి నిమజ్జనం మహొత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని అతి పెద్ద సంఘం అయినటువంటి ముదిరాజ్ సంఘం లడ్డూ వేలం పాటలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాదిరెడ్డి రమేష్ దంపతులు లడ్డును 25011 రూపాయలకు దక్కించుకున్న దంపతులకు సంఘం పెద్దలు, పెద్ద పట్లోళ్ల దేవేంద్రరెడ్డిఅందజేయడం జరిగింది..మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొని లక్కీ విజయతలకు బహుమతులు అందజేయడం జరిగింది. లడ్డు వేలం పాటలో చిట్టెంపల్లి శరత్ లడ్డును 22500 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. వారికి సంఘ పెద్దలు యూత్ సభ్యులు పట్లోళ్ల దేవేందరరెడ్డి అందజేయడం జరిగింది. బోర్లం గ్రామంలోని ఉత్తమ గురువు కాపర్తి శివరాజులు దంపతులు ఆపిల్ ను వేలంపాటలో దక్కించుకోవడం జరిగింది. వారికి యాపిల్ ను అందజేయడం జరిగింది.ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి గణనాధుని దర్శించుకుని లడ్డూ వేలం పాటలో యూత్ సభ్యులతో కలిసి పాల్గొని తన వ్యక్తిగత వాహన చోదకుడు మద్ది మోహన్ (శంభు) వేలం పాటలో లడ్డూను 23000 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. వారికి ఫ్రెండ్స్ యూత్ సభ్యులతో కలిసి పట్లోళ్ల దేవేందర్ రెడ్డి లడ్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖ పాత్రికేయులు ఎంబరి ఆనంద్ కుమార్ , సయ్యద్ నబీ,గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వివిధ కుల సంఘ పెద్దలు వివిధ యువజన సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని నిమజ్జనాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఓటర్ల జాబితా పై అఖిలపక్ష నాయకులతో అభిప్రాయ సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన గ్రామీణ ఓటర్ల జాబితా విడుదలపై వివిధ పార్టీల ప్రతినిధులతో అదనపు ఎంపీడీఓ వెంకట సుబ్రమణ్య శాస్త్రి,బుధవారం సమావేశం నిర్వహించారు. రాజకీయా పార్టీల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, దీని ప్రకారంగా ఈ నెల 13న వార్డులవారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామన్నారు. ఇందులో అభ్యంతరాలు,కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తులను ఈ నెల 21 లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వకంగా సమర్పించాలని,26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి 28న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఒక కుటుంబంలో ఉన్న సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచీ గాలి దుర్గారావు, చేబ్రోలు వేంకటేశ్వర్లు,టీడీపీ నుంచి రావుట్ల సత్యనారాయణ,మైనేని రవి,సీపీఐ నుంచి యంగల ఆనందరావు,తూము రోషన్,ఆకెన పవన్, వైఎస్సార్ సీపీ నుంచి షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలు కీలకం.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు కీలకంగా పనిచేస్తాయని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లకు పని భారం ఎక్కువైన గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాల మంజూరు కై ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి కృషి చేస్తానన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల వేతనాలు పెంచే విధంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేక్ , అంజిరెడ్డి , ఎజాస్ , నార్ల సురేష్ , మోహన్ నాయక్ ,తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో విద్యార్థుల అవస్థలు..

**పురుగుల అన్నం..., నీళ్ల చారే పరమాన్నం ...**

**దిక్కుతోచని స్థితిలో విద్యార్థినిలు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దీనస్థితికి చేరింది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల చిన్నారుల కోసం ప్రభుత్వం మట్టహాసంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అభాసపాలవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఆహార పదార్థాలు నాణ్యత లోపించడంతోపాటు తినేందుకు అనువుగా లేదన్న ఆరోపణలు ఉన్నాయి. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బోర్రం కొయ్యగుట్ట బోర్లం క్యాంపు తదితర పాఠశాలల్లో సిబ్బంది నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రుల ఆర్థిక స్తోమత లేకపోవడంతో గురుకుల పాఠశాల హాస్టళ్లకు పంపిస్తే చాలీచాలని ఆహారం పురుగుల అన్నం నీళ్ల చారు పెడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులతో లబోధిపోమంటున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇచ్చిన ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు హాస్టల్లో బస చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అరకొరగా తనిఖీలు చేసి ఉన్న పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేయకుండా విద్యార్థి సంఘాలు పదేపదే గురుకులాలపై ఆరోపణలను రుజువు చేస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు మాత్రం సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెలువెరుతున్నాయి. బాన్సువాడ డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలతో పాటు మైనార్టీ గురుకుల పాఠశాలలో సైతం పురుగుల అన్నం నీళ్ల చారు మాత్రమే అందిస్తున్నట్లు తెలుస్తోంది.

## రాత్రి వేళల్లో సందర్శించాలి..

బాన్సువాడ ప్రాంతంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉన్నతాధికారులు సాయంత్రం వేళలో సందర్శించాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించే సిబ్బంది సమయపాలన లేకుండా విధులకు హాజరవుతున్నారని ఆయన ఆరోపించారు. డివిజన్ పరిధిలోని ఓ బాలికల పాఠశాలలో పిటి విధులు నిర్వహించే అధ్యాపకురాలు చిన్నారులపై చేయి చేసుకోవడం చాలా ఇబ్బందిగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అలాగే ఉమ్మడి జిల్లాలా మెజిస్ట్రేట్ లాని కోరడం జరిగింది

# బాన్సువాడ లోని స్వాగత్ గ్రాండ్ హొటల్‌ను సందర్శించిన మున్సిపల్ సిబ్బంది..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పురపాలక సంఘం పరిధి లో గల స్వాగత్ గ్రాండ్ హొటల్ లో కుళ్ళిన మాంసం విక్రయిస్తున్నారు అని ఒక కస్టమర్ కంప్లైంట్ చేయగా చైర్మన్, కమిషనర్ ఆదేశాల మేరకు మునిసిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డ్జి ఆధ్వర్యంలో గురువారం సదరు హొటల్లో తనిఖీ చేయగా అక్కడ ఏలాంటి కుళ్ళిన ఆహార పదార్థాల దొరక లేదు. హొటల్ సిబ్బంది కి హెయిర్ క్యాప్, హాండ్ గ్లోవ్స్, వాడాలని అలాగే హొటల్ లో శుభ్రత పాటించాలని సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు లేదా కుళ్ళిన మాసం దొరికినట్లయితే అట్టి హొటళ్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది హన్మాండ్లు, సతీష్, రోహిత్ తదితరులు ఉన్నారు.

# కొత్త పాసుబుక్‌లకు రుణాలు ఇవ్వాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకురెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన దానిపట్ల ఎమ్మార్పీఎస్ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కి వర్షం వ్యక్తం చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీలకు గత ప్రభుత్వం హాయంలో భూ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్ర గాంధీ హయాంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆయంలో పంపిణీ చేశారు. కొందరు రైతులు అప్పు కు భయపడి బ్యాంక్ ద్వారా అప్పులు తీసుకోలేకపోయారు. ఇప్పుడు బ్యాంకర్ల చుట్టూ తిరగాలసిన పరిస్థితి ఏర్పడింది. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వేణుమూల రేవంత్ రెడ్డి సన్నచిన్న కారు రైతులకు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి కొత్త పాస్ బుక్ లా పైనా రుణాలు ఇప్పించాలి రైతులను ఆదుకోవాలని , ఎస్సీ కులాలకు ఉన్నటువంటి పట్టలు అసైడ్ ల్యాండ్ భూములులావణ్య, పట్టా ప్రభుత్వ భూములు గానే ఆన్లైన్లో సూయిస్తున్నాయి ఇట్టి భూములకు సంబంధించిన ఈసీ రావడం లేదు. ఈ యొక్క పట్టల పైన బ్యాంకర్లుఎస్సీ లకు లోనూ వారుఇవ్వడం లేదు. తమరు ఇట్టి విషయంపై విచారణ జరిపిరుణాలు ఇప్పించటకు తగు చర్య తీసుకోవాలని మా ఈ ఎస్సీ కులస్తులకును ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కి కోరడం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ విజ్ఞప్తి చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
20-09-2024


# విద్యార్థులకు మాతృభాషపై మక్కువను పెంచాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం వర్ధన్నపేట మండలంలో నిర్వహించబడుతున్న యూపీ లెవెల్ కాంప్లెక్స్ సమావేశాలను పర్యవేక్షించడంలో భాగంగా జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ప్రధాన కార్యదర్శి గారే కృష్ణమూర్తి, రాయపర్తి, వర్ధన్నపేట నోడల్ అధికారులు శ్రీధర్, వి.శ్రీనివాస్ పర్యవేక్షించారు. కాంప్లెక్స్ సమావేశాలను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. యుపి లెవెల్, పిఎస్ లెవెల్ కాంప్లెక్స్ సమావేశాలలో డిసిఇబి సెక్రెటరీ పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులందరూ మెలుకువలు పాటిస్తూ, విద్యార్థులు మంచి సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. నేషనల్ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలో మంచి ఫలితాలు సాధించడం గాను 3,6,9వ తరగతులకు బోధించేటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులను న్యాష్ మాక్ టెస్టులను నిర్వహించి ప్రగతిని చూపిస్తూ విద్యార్థులకు మెలకువలు నేర్పిస్తూ నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో మంచి స్థాయిలో జిల్లా నుంచే విధంగా తద్వారా రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో ఉంచడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూపీ లెవెల్ లో నిర్వహిస్తున్న తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో తెలుగు ఉపాధ్యాయులు అందరితో మాట్లాడుతూ విద్యార్థులకు రాతనైపుణ్యాలు తద్వారా వారికి తెలుగు భాషకు సంబంధించిన సులభతరమైన పదాలు విద్యార్థులకు తెలుపుతూ మాతృభాషపై మక్కువ పెంచేవిధంగా తెలుగు భాష ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి, వర్ధన్నపేట నోడల్ అధికారులు సీఆర్పీలు, ఆర్పీలు పాల్గొని, కాంప్లెక్స్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించుటకు కృషి చేస్తున్నందుకు వారిని అభినందించారు.

# పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం

## ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



గ్రేటర్ వరంగల్ లోని ఎస్.ఆర్.ఆర్ తోట యు.పి.హెచ్.సిలో పోషణ మాసం సెప్టెంబర్ 2024 సందర్భంగా మెడికల్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. విద్య ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ... ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు ఎక్కువగా ప్రజలతో మమేకమై ఉంటారు. కావున పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై ప్రజలలో అవగాహన కల్పించాలనీ సూచించారు. వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లలను గుర్తించి, (సాం,మాం,సువ్,సాం) పిల్లలను అంగన్వాడి టీచర్, ఆశ, ఏఎన్ఎం సమక్షంలో నెలలో రెండు సార్లు, మిగతా పిల్లల్ని నెలకు ఒకసారి బరువు చూడాలన్నారు. సాం పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్ష చేసి, అందులో ఫెయిల్ అయిన పిల్లలను మెడికల్ ఆఫీసర్ కు చూపించి, ఇట్టి పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరుచుటకు అందరము కలిసి పని చేయాలని కోరారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ.... చేతులు కనీసం 20 సెకండ్లు కడగాలని తెలుపుతూ హ్యాండ్ వాష్ పద్ధతులు చేయించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, హెల్త్ సిబ్బంది మోహన్ రావు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

త్వరలోనే ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆర్థికశాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే త్వరలోనే రెండు పెండింగ్ డిఏలను ప్రకటించి ఉద్యోగులకు దసరా కానుకను అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. ఆ దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టుగా సమాచారం. ఈ నెలఖారులోగా రెండు డిఏలకు సంబంధించి నిధులు సమీకరించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లుగా ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఈ నెలాఖరులోగా నిధులు సమకూరితే అక్టోబర్ జీతంతో కలిపి, ఒకవేళ నిధులు సమీకరణ కాకపోతే నవంబర్ జీతంలో ఈ రెండు పెండింగ్ డిఏలను కలిపి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా సమాచారం. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని ఉద్యోగ సంఘాలు కొన్ని రోజులుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### ప్రతినెలా రూ.4,800 కోట్ల జీతాలు చెల్లింపులు

ప్రస్తుతం ఉద్యోగులకు సంబంధించి నాలుగు డిఏలు (జూలై- టు డిసెంబర్ 2022, జనవరి- టు జూన్ 2023), 'జూలై- టు డిసెంబరు 2023, జనవరి- టు జూన్ 2024)లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అందులో రెండింటిని ఉద్యోగులకు ఇప్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసింది. దీనికి సంబంధించి ప్రభుత్వంపై ఎంత ఆర్థికభారం పడుతుందన్న విషయాన్ని ఇప్పటికే ఆర్థికశాఖ ప్రభుత్వానికి నివేదిక అందించినట్టుగా సమాచారం. గత ప్రభుత్వంలో 2022 జూలై నుంచి ఉద్యోగుల డిఏ (కరువు భత్యం)లు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తంగా నాలుగు డిఏలను ఉద్యోగులకు ప్రస్తుతం ఇవ్వాల్సి ఉండగా త్వరలోనే మరో డిఏ డబ్బులు కూడా ఉద్యోగులకు చెల్లించాల్సి రావడం, మొత్తంగా డిఏల సంఖ్య ఐదుకు చేరుకుంటుందని, ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రెండు డిఏలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఈ రెండు డిఏలను ఉద్యోగులకు చెల్లిస్తే ప్రభుత్వంపై రూ.300 కోట్ల భారం పడుతుందని ఆర్థిక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఎంప్లాయీస్ పెన్షన్ల కోసం దాదాపు రూ.4,800 కోట్లను ప్రతి నెలా ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా రెండు డిఏల చెల్లింపుతో మరో రూ.300 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడనుంది.

# దేశానికే ఆదర్శం.. స్కిల్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)..




ఉపాధికి ఢోకా ఉండదని ఈ సందర్భంగా సీఎం యువతకు సూచించారు. ఇక నుంచి తమ ప్రభుత్వం 200 ఎకరాల్లో నెలకొల్పుతున్న స్పోర్ట్స్ యూనివర్సిటీపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్‌మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతున్నామనీ, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు. చైర్మెన్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదనీ, మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడంటూ కొనియాడారు. అందుకే చైర్మెన్‌గా ఉండాలని కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమి స్తాయనీ, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన తీరులోనే దార్శనికత ఉందని ప్రశంసించారు. రాష్ట్రంలో అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ ఉందనీ, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కో చైర్మెన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే నెల నుంచే కోర్సులు ప్రారంభం

స్కిల్ యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్టు వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో తాత్కాలికంగా కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. వీటి నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మంది ఇందులో శిక్షణ పొందనున్నారు.

# గోవాలో జానీ మాస్టర్ అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషను సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గోవాలోని లాడ్జిలో జానీ మాస్టర్‌ను అదుపులోకి తీసుకున్న ఎస్ఓటి పోలీసులు అక్కడి కోర్టులో హాజరు పర్చి నగరానికి తీసుకుని వస్తున్నారు. పోలీసులు జానీ మాస్టర్‌ను నేరుగా ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉంది. జానీ మాస్టర్ తనపై లైంగిక వేదింపులకు పాల్పడ్డాడంటూ ఆయన వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యువతి(21) ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. 2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యాడని, 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరానని యువతి తెలిపింది. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తోపాటు తాను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లామని, అక్కడ హోటల్లో తనపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడని ఫిర్యాదు చేసింది. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని. సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. లైంగిక వాంఛ తీర్చనందుకు ఒకసారి జుట్టు పట్టుకుని తలను అద్దానికి కొట్టాడని, మతం మారి తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడని, వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశానని తెలిపింది. సొంతంగా పనిచేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రాకుండా ఇబ్బందిపెట్టాడని, ఆగస్టు 28న తమ ఇంటి గుమ్మానికి గుర్తుతెలియని వ్యక్తులు ఓ పార్సిల్ వేలాడదీశారని, అందులో 'మగబిడ్డకు అభినందనలు. కానీ జాగ్రత్తగా ఉండు' అని రాసి ఉంది' అని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. మైనర్‌గా ఉన్నప్పటి నుంచే తనపై అత్యాచారం చేస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో జానీ మాస్టర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో ఉన్న జానీ మాస్టర్ పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ప్లాన్ వేశాడు. లద్దాఖ్‌లో ఉన్నట్లు తెలియడంతో అక్కడికి వెళ్లిన సైబరాబాద్ పోలీసులకు చిక్కకుండా పరారయ్యాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటాడి గోవాలో పట్టుకున్నారు. జానీ మాస్టర్‌ను పట్టుకోవడం కోసం నాలుగు బృందాలు వివిధ ప్రాంతాలకు వెళ్లాయి.

# ఆరు నెలల్లో హెల్త్ హబ్‌గా వరంగల్

(మొదటి పేజీ తరువాయి)..





ప్రాంతీయ పార్టీకి అధికారం ఇస్తే వారు ప్రజలను నట్టేట ముంచారని గత ప్రభుత్వం తీరును ఎండగట్టారు. కొందరు ప్రకటనలు, హామీలు, ట్విట్ట ర్, వాట్సప్, సోషల్ మీడియాకే పరిమితం అవుతున్నారని బిఆర్ఎస్ నేతలను పరోక్షంగా విమర్శించారు. రెవెన్యూ శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశల వారీగా అమలు చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అమలు ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలతో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 657 కోట్లతో పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయించామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు కోసం 25 ఎకరాల్లో పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. నర్సంపేట నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం మంచినీటి పేరుతో మిషన్ భగీరథ స్కీం తీసుకొచ్చి కోట్లాది రూపాయల నిధులను వారి ఖజానాలోకి మల్చుకుందని ఆరోపించారు. సుమారు రూ.46 వేల కోట్ల ఖర్చు చేశామని బిఆర్ఎస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని.. రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందుతుం దా అని సర్వే చేయగా కేవలం 53 శాతం మంది ప్రజలకు మాత్రమే నీ రు అందుతున్నట్లు తేలిందన్నారు. అర్హులైన రైతులందరికీ రూ. రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేస్తామని, కొన్ని టెక్నికల్ సమస్యల వల్ల రుణమాఫీ జాప్యం జరుగుతుందని, ఇప్పటికే రూ.18 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని, ఇంకా రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామన్నారు. వచ్చే నెలలో తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు అందజేస్తామన్నారు. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇటీవల వర్షాల వల్ల ఆ పథకాన్ని ప్రారంభించలేదని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజలు ముగ్గులు పోసుకోవచ్చున్నారు. కొన్ని పథకాలపై ప్రతిపక్ష పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. దేవాదాయ శాఖ మంత్రి కొం డా సురేఖ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణ యం వల్ల వరంగల్‌లో సెంట్రల్ జైలు లేకుండా పోయిందని.. ఇరుకైన ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నారని.. ప్రస్తుతం నర్సంపేట లాం టి సువిశాల ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేయాల్సి ఉండేదని అభిప్రాయపడ్డారు. గత పాలకులు తీసుకున్న అనాలోచన నిర్ణయాల వల్ల ప్రజలపై పెనుభారం పడిందన్నారు. నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి, వైద్య, విద్యను ఈ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకరావడమే లక్షంగా మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహకారంతో ఆసుపత్రి పూర్తి అయిందని తెలిపారు. మెడికల్ కాలేజీలో అవసరమైన ఫ్యాక ల్టీ, వసతులను కల్పించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు రులు పాల్గొన్నారు.

# వ్యవసాయం చేసే వారికే రైతు బంధు

(మొదటి పేజీ తరువాయి)..

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి



వివిధ రంగాల్లో తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శివరాజ్ సింగ్ చౌహాన్, చిరాగ్ పాశ్వాన్‌లతో సమావేశం అయ్యారు. తొలుత కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును ఆయన కార్యాలయంలో కలిసి, భద్రాద్రి %-% కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ మీద 28 శాతం దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయిల్ పామ్ మీద దిగుమతి సుంకం విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని మంత్రికి వివరించారు. దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు. ఆ కోవలోనే ఆయిల్ పామ్‌కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా చర్చించారు. జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రి కళ్లారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి

తెలంగాణలో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కేంద్రాన్ని కోరారు. ఇందులో భాగంగా కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం లీలా ప్యాలస్ హాటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన 'గ్రోత్ విత్ ఇంపాక్ట్ - గవర్నమెంట్ సమ్మిట్' లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్‌లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066